**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది : 28.09.2017.**

# మూలా నక్షత్రం నాడు నగరోత్సవం సందర్భంగా భక్తుల రద్దీని సమయస్ఫూర్తితో నియంత్రించిన పోలీసులు

నగరంలో ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులు, యాత్రికులకు అసౌకర్యం కలుగకుండా అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటలనకు అదే విధంగా ప్రమాదాలకు ఆస్కారం లేకుండా నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ప్రణాళికా బద్దంగా పటిష్టమైన బందోబస్తున్న ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో ది.27.9.17న 7వ రోజైన మూలా నక్షత్రం సందర్భంగా లక్షలాదిగా భక్తులు దర్శనానికి తరలివచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా విచ్చేసే భక్తుల రద్దీని పోలీసులు ఎంతో సమర్ధవంతంగా, ఎటువంటి ఇబ్బందులు సామాన్యులకు కలుగకుండా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది. తద్వారా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగింది.

ఈ క్రమంలో ది.27.9.17న సాయంత్రం నగరోత్సవ కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు మరియు పిల్లలు పాల్గొన్నారు. అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు ఓం టర్నింగ్‌కు వచ్చేసరికి అకస్మాత్తుగా భారీ వర్షంపడటం జరిగింది. భారీ వర్షం పడటంతో అమ్మవారి ఉత్సవ విగ్రహాలను తడవకుండా పరుగు పరుగన రాజగోపురం వైపు తీసుకుని వెళ్ళడం జరిగింది. ఊరేగింపులో ఉన్న మహిళలు మరియు పిల్లలు అందరూ ఒక్క సారిగా పరుగులు తీస్తూ రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన టెంట్‌లోకి చేరుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో కొంత మంది మహిళలు అదే విధంగా పిల్లలు క్రిందపడిపోవడం జరిగింది.

వెంటనే అప్రమత్తంగా ఉన్న పోలీస్ రోప్ పార్టీలు, పోలీసు సిబ్బంది మరియు ఇతర అధికారులు క్రింద పడిపోయిన మహిళలు అదే విధంగా పిల్లలు ఇతర భక్తులను లేపి పెద్ద ప్రమాదాన్ని సమయస్ఫూర్తితో అదుపులో పెట్టారు. అలాగే రాజగోపురం వద్ద రద్దీని నియంత్రిస్తూ భక్తులను క్రమపద్ధతిల్లో క్యూలైన్లలోకి పంపడం జరిగింది. అదే సమయంలో అమ్మవారికి హారతులు ఇస్తున్న కారణంగా క్యూలైన్లలో తోపులాటలు జరుగకుండా భక్తులను ఉన్నచోటనే నిలువరించడం, క్రింది నుండి వచ్చే భక్తులను నియంత్రించడం, అమ్మవారి దర్శనం ప్రారంభం కాగానే భక్తులను తిరిగి దర్శనానికి అనుమతించడం అలాగే తొందరపాటుతో బ్యారికేడ్ల నుండి దూరే ప్రయత్నం చేసి ఇరుక్కుపోయి ఇబ్బంది పడటంతో వారిని పోలీసులు బయటకు తీసి క్యూలైన్లలో పంపడం జరిగింది.

**కొన్ని పత్రికలలో ఈ విషయం గమనించి వేరే విధంగా ప్రచురించడం జరిగింది.**

పోలీసు శాఖ తీసుకున్న భద్రతా చర్యలు, విధి నిర్వహణలో అప్రమత్తం, చాకచక్యం మరియు సమయస్ఫూర్తితో వ్యహరించడం వలన రద్దీని నియంత్రించి, ప్రమాదాన్ని నివారించడం జరిగింది.

--xx--